ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
బుధవారం 10 సెప్టెంబరు 2025





ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావును సన్మానిస్తున్న దృశ్యం

నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

- ఎన్‌పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు

కోటగిరి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలని వరంగల్ ఎన్‌పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు సూచించారు. మండలంలోని ఎత్తొండ గ్రామంలో నిర్మిస్తున్న 33/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. సబ్ స్టేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వరి కోతలు పూర్తయ్యే సమయానికి 33/11 కేవీ లైన్‌లు పూర్తి చేసి సబ్ స్టేషన్ లోడ్ తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలలో పంట పొలాల్లో విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించాలని సూచించారు. అనంతరం మోహన్ రావును ట్రాన్స్‌కో సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఎస్ఈ రవీందర్, డీఈ ముక్తార్, కన్‌స్ట్రషన్ డీఈ వెంకట రమణ, ఏడీఈ తోట రాజశేఖర్, ఏఈ బుజ్జిబాబు, కార్తీక్, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి

విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

- సీఎం ఆధ్వర్యంలో విద్యారంగం అభివృద్ధి
- బడుల అభివృద్ధికి అధిక నిధులు
- గురుపూజోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- 40 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తికి మించిన వృత్తి సమాజంలో మరేది లేదని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ జిల్లాను విద్యారంగంలో అగ్రభాగాన నిలపాలని రూరల్ శాసనసభ్యుడు భూపతిరెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని డీఈవో అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి హాజరయ్యారు. మొదటగా జ్యోతిప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన 40 మంది ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధన సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉంటారని అన్నారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్తర సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు.

మిగతా 8వ పేజీలో...

ఘనంగా కాళోజీ జయంతి

- నివాళులర్పించిన రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్
- కాళోజీ నారాయణ రావు సేవలను కొనియాడిన వక్తలు

8



బీసీలకు గాలం!

వెనకబడిన వర్గాలను మచ్చిక చేసుకుంటున్న కాంగ్రెస్

- ఈనెల 15న కామారెడ్డిలో భారీ బహిరంగ సభ
- స్థానిక ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు వ్యూహం
- ఢిల్లీలో ధర్నా, అసెంబ్లీలో బిల్లుతో దగ్గరయ్యే ప్రయత్నం
- గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు మొండిచేయి
- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఒకే పరిస్థితి
- భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి అవుతారన్న పీసీసీ చీఫ్
- ప్రాధాన్యం సంతరించుకున్న మహేష్ గౌడ్ వ్యాఖ్యలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన చేస్తోంది. బీసీలకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇప్పటికే ఆర్డినెన్స్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శాసన సభలోనూ బిల్లు పెట్టింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా స్థానిక సంస్థలను కైవసం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల ఓట్లపై కన్నేసింది. అన్ని పార్టీలు బీసీ జపం చేస్తుండగా కాంగ్రెస్ ఒకడుగు ముందుకేసి ఢిల్లీలో ధర్నా చేసి బీసీలను ఆకర్షించే ప్రయత్నం చేసింది.



నిజామాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మండల్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని స్పష్టం చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఏ విధంగా ముందుకు వెళ్తుందనేది తేలాల్సి ఉంది. అయినప్పటికీ ఈనెల 15న బీసీ రిజర్వేషన్ల విజయోత్సవ సభ పేరుతో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనుంది. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల నుంచి భారీగా జనసమీకరణ చేసేందుకు పార్టీ కసరత్తు చేస్తోంది. లక్ష మందితో నిర్వహించనున్న బహిరంగ సభ ద్వారా బీసీ రిజర్వేషన్లతో ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. 2023 ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను నిర్వహించింది. ప్రస్తుత కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యతో పాటు ఇతర ముఖ్యనేతలు వచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని బీసీలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు, అదే విధంగా బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని హామీలు ఇచ్చారు. ఇప్పుడు అదే కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనున్న కాంగ్రెస్‌కు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమేరకు లాభం జరుగుతుందో చూడాలి.

జిల్లా పరిషత్‌పై కాంగ్రెస్ కన్ను..

స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో మెజార్టీ సీట్లను గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తులు చేస్తుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో జిల్లా పరిషత్‌ను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. అంతకు ముందు కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కూడా బీఆర్ఎస్‌కే జిల్లా పరిషత్‌ను కేటాయించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఎలాగైనా జిల్లా పరిషత్‌తో పాటు మెజార్టీ ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. బీసీలకు అధిక స్థానాలు కేటాయించడం ద్వారా బీసీలను తమవైపు తిప్పుకొనేందుకు అధికార పార్టీ ఎత్తులు వేస్తోంది.

మిగతా 8వ పేజీలో...

15న భారీ బహిరంగ సభ..

బీసీ రిజర్వేషన్ల విజయోత్సవ సభ పేరుతో కాంగ్రెస్ ఈనెల 15న కామారెడ్డిలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఇప్పటికే ఐదుగురు మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు కామారెడ్డిలో సమావేశం నిర్వహించి బహిరంగ సభను జయప్రదం చేసేందుకు పార్టీ క్యాడర్‌కు దిశ నిర్దేశం చేశారు. ఈనెల 14, 15 తేదీలలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కామారెడ్డిలోనే మకాం వేసి సభను జయప్రదం చేయడంపై దృష్టి పెట్టనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. కామారెడ్డి జిల్లా సమీపంలోనే ఉండడం, పీసీసీ అధ్యక్షుడి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు భారీ జనసమీకరణపై దృష్టి పెట్టారు.

అడుగుకో గుంత..

- చిన్నపాటి వర్షానికి గుంతలు
- అధ్వానంగా సిర్పూర్-అన్నారం రోడ్డు
- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- ఏళ్ల నుంచి పట్టించుకోని అధికారులు

6





ఉక్కిరి బిక్కిరి

- జిల్లాలో పెరుగుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- పగలు ఉక్కపోత, రాత్రికి చలి
- విచిత్ర వాతావరణంలో జనం పరేషాన్

నిజామాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వారం రోజుల క్రితం వర్షాలతో ఉక్కిరి బిక్కిరి అయిన జిల్లా ప్రజలు ప్రస్తుతం ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ప్రజలంతా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పగలంతా ఎండవేడిమితో ఇబ్బందులు పడుతున్న జనం రాత్రి సమయాల్లో చలితో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత వారం రోజుల క్రితం జిల్లాను నాలుగు రోజుల పాటు వర్షాలు ఇబ్బందులు పెట్టగా ఇప్పుడు భానుడు ఎండాకాలాన్ని తలపించేలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ఒక్కసారిగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు మళ్లీ కూలర్లు, ఏసీలవైపు మొగ్గుచూపుతున్నారు. వాతావరణం మార్పుల వల్ల ఈ పరిస్థితి నెలకొంది.

మిగతా 8వ పేజీలో...



ప్లీజ్.. ఒక్క క్షణం!

ఆత్మహత్య ఆలోచన వద్దే వద్దు

- క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు
- రోడ్డున పడుతున్న కుటుంబాలు
- అనాథలవుతున్న పిల్లలు
- నిత్యం పెరుగుతున్న బలవన్మరణాలు
- నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం

> భారమెంత ఉందనీ.. బాధ పడకు నేస్తమా.. బాధ వెంట నవ్వుల పంట ఉంటుందిగా అని ఓ సినీగేయ రచయిత చెప్పినట్లు కష్టాలు వస్తుంటాయి.. వాటిని ధైర్యంగా ఎదుర్కొంటే జీవితం సుఖమయం అవుతుంది. బాధ కలిగినప్పుడు ఆ క్షణం ఏం చేస్తున్నామని ఆలోచించాలని, తప్పుడు నిర్ణయం తీసుకుంటే ఎంత నష్టమో, నమ్ముకున్న వారు ఏమవుతారో అన్న విషయాలను సమీక్షించుకోవాలని మానసిక వేత్తలు సూచిస్తున్నారు. ఏం చేస్తున్నామనే విచక్షణ కోల్పోవడం వల్లే జిల్లాలో చిన్న, పెద్ద అన్న వయసు తేడా లేకుండా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. అందమైన జీవితాలను చాలిస్తున్నారు. నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం..

బోధన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రావడం లేదని భర్త.. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యాయని మనస్తాపంతో విద్యార్థులు, అత్తమామలు, భర్త వేధింపులకు గురి చేస్తున్నారంటూ వివాహిత.. పెళ్లికి ఒప్పుకోలేదని ప్రేమికకులు.. భార్యభర్తల మధ్య తలెత్తిన మనస్పార్థాల కారణంగా గృహిణి ఇలా పలు కారణాలతో తనువు చాలిస్తున్న ఘటనలు జిల్లాలో నిత్యకృత్యంగా మారాయి. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ఆత్మహత్యలకు పాల్పడిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నారు. దీంతో వారి పిల్లలు అనాథలవుతున్నారు. క్షణికావేశంలో జరుగుతున్న ఘటనలతో కుటుంబాలు చిన్నభిన్నమై రోడ్డున పడుతున్నాయి.. ఆవేశంలో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. నిండు నూరేళ్లు బతకాల్సిన వారు క్షణికావేశ నిర్ణయాల వల్ల శవాలుగా మారి కుటుంబాలను శోక సముద్రంలో ముంచెస్తున్నాయి. ఆర్థికంగా కుంగిపోయి అప్పుల బాధలు భరించలేక ఇతర ఇబ్బందులతో చేసుకుంటున్న ఆత్మహత్యలు వారి పిల్లల పాలిట శాపంగా మారుతున్నాయి. బోధన్ డివిజన్‌లోని ఎడపల్లి, రెంజల్, నవీపేట, బోధన్, సాలూర, కోటగిరి, రుద్రూర్, వర్ని, మోస్రా, చందూర్ తదితర మండలాల్లో ఇటీవల ఆత్మహత్య ఘటనలు చోటు చేసుకున్నాయి. జిల్లాలో ప్రతిరోజూ ఏదో ఒకచోట ఆత్మహత్యలు వెలుగుచూస్తూ ఉన్నాయి. చదువులో రాణించలేదని, ప్రేమ విఫలమైందని, అప్పుల వారు వేధిస్తున్నారని, మద్యానికి బానిస అయ్యానని, కుటుంబ కలహాలు వెంటాడుతున్నాయని..

మిగతా 8వ పేజీలో...

ఒక్క క్షణం ఆలోచించాలి..

: డాక్టర్ సుధాకర్, వైద్య నిపుణుడు



క్షణికావేశ సందర్భాల వల్ల జీవితాలు చిన్నభిన్నమవుతాయి. ఎన్ని సమస్యలు ఉన్న పరిష్కార మార్గాలు ఉంటాయి. క్షణికావేశాలకు వెళ్లే ముందు ఒక్కసారి తమ కుటుంబం గురించి ఒక్క క్షణం ఆలోచించాలి.

ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోవద్దు..

: శ్రీనివాస్, బోధన్ ఏసీపీ



క్షణికావేశంలో ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదు. క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలతో ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోతున్నాయి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది.



ఓటు వేసిన ఎంపీ

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ అర్వింద్

నిజామాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఢిల్లీలోని పార్లమెంట్ నూతన భవనంలో మంగళవారం నిర్వహించిన పోలింగ్‌లో ఎంపీ అర్వింద్ ధర్మపురి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పోటీ చేయగా ప్రతిపక్ష కూటమి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పోటీ చేశారు. రాజ్యసభ, లోక్ సభ ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

'మహా' పోలీసులతో సఖ్యత అవసరం

- శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి
- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేస్తున్న పోలీసు కమిషనర్ సాయిచైతన్య

బోధన్/ఎడపల్లి, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర నుంచి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థను పటిష్ఠ పరిచి అక్కడి పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపర్చుకోవాలని సీపీ సాయి చైతన్య అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేయాలన్నారు. మంగళవారం బోధన్ మండల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్‌ల పట్ల పాఠశాల, కళాశాల విద్యార్థులకు, సోషల్ మీడియా ద్వారా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎడపల్లి మండలం లోని జానకంపేట శివారులో గల శ్రీ లక్ష్మి నర్సింహస్వామి ఆలయాన్ని మంగళవారం సీపీ సాయి చైతన్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు, పట్టణ సీఐ వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి, ఎడపల్లి ఎస్సై రమ, రెంజల్ ఎస్సై చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ నేషనల్స్‌కు ఎస్ఆర్ విద్యార్థినులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి జూనియర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎస్ఆర్ కళాశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. అక్టోబర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో సాయిసమీక్ష, రోనిషాలు ప్రాతినిధ్యం వహించనున్నారు. జూలై 11 నుంచి 25 వరకు ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి విజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించిన కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి సాయిసమీక్ష, రోనిషాలు ప్రాతినిధ్యం వహించనున్నారు. మంగళవారం నగరంలోని ఎస్ఆర్ కళాశాలలోని



విద్యార్థినులను అభినందిస్తున్న జోనల్ ఇన్‌చార్జి శ్రీకాంత్

విశ్వభారతి క్యాంపస్‌లో ఫుట్‌బాల్ క్రీడాకారులకు కళాశాల డీజీఎం గోవర్ధన్‌రెడ్డి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి శ్రీకాంత్, ప్రిన్సిపాల్ దేవేందర్‌రెడ్డి, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్య సిబ్బంది

కేన్సర్ రోగులకు ఆరోగ్య సిరులు

- జిల్లాలోనే కీమోథెరపీ సేవలు
- జీజీహెచ్‌లో వర్చువల్‌గా ప్రారంభించిన వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నిజామాబాద్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో కేన్సర్ డేకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో కీమోథెరపీలో శిక్షణ పొందిన వైద్యుడితో పాటు నలుగురు సిబ్బందిని నియమించారు. ఈ కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

మిగతా 8వ పేజీలో...

క్రైం సమాచారం

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ఏర్గట్ల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో తడపాకల్ గ్రామానికి చెందిన ఉత్కం స్వామిగౌడ్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ పడాల రాజేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం స్వామిగౌడ్ భూవివాదాల సంబంధించిన కేసు సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉండటంతో తీవ్రమైన ఒత్తిడికి గురయ్యాడుర. మనస్తాపం చెంది సోమవారం రాత్రి సమయంలో గోదావరి తీరప్రాంతంలో పురుగుల మందు తాగి మృతి చెందాడు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

దోమకొండ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఒకరికి ఒక రోజు జైలుశిక్ష పడినట్లు దోమకొండ ఎస్ఐ స్రవంతి మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేస్తుండగా మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన బండారి రవి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడినట్లు ఆమె తెలిపారు. కామారెడ్డి ద్వితీయశ్రేణి న్యాయాధికారి చంద్రశేఖర్ అతనికి ఒకరోజు జైలు శిక్షతో పాటు రూ.200 జరిమాన విధించినట్లు తెలిపారు.

చేపలు పట్టబోయి వ్యక్తి మృతి

సిరికొండ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని కొండాపూర్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి భూక్య శంకర్ (59) అనే వ్యక్తి మృతి చెందాడు. సిరికొండ ఎస్ఐ రామకృష్ణ చెప్పిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోప్యతాండాకు చెందిన భూక్య శంకర్ సోమవారం మధ్యాహ్నం చేపలు పట్టడానికి ఊర చెరువుకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు చెరువు వద్ద వెతికారు. అక్కడ దస్తులు కనిపించడంతో చెరువులో పడిపోయాడని నిర్ధారణకు వచ్చారు. మంగళవారం ఉదయం చెరువు వద్దకు వెళ్లి చూడగా శవమై తేలాడు. సిరికొండ ఎస్ఐ రామకృష్ణ గజ ఈతగాళ్ల సహాయంతో బూక్య శంకర్ మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువచ్చారు. శంకర్ కుమారుడు సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. శవపంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల జెండాగల్లి ప్రాంతంలో ఓఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులుదాడి చేశారు. ఈదాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురితో పాటువారి వద్ద రూ.9వేల 910ల నగదుస్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు 4వ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఆగిఉన్న లారీని ఢీకొన్న కారు

● ఒకరు మృతి.. మరొకరికి గాయాలు

ఇందల్వాయి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై మంగళవారం పార్క్ చేసిన లారీని అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో కారులో ఉన్న నరసింహారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మండలంలోని దేవి తండా గ్రామ శివారులో 44వ జాతీయ రహదారి రోడ్డుపై హర్యానా దాబా వద్ద రోడ్డుపై హర్యానాకు చెందినలారీ పార్క్‌చేసి ఉంది. హైదరాబాద్ నుంచి ఈచ్చోడా వెళుతున్న కార్ లారీని వెనుక వైపు నుంచి ఢీకొంది. కారు డ్రైవర్ విశాల్‌కుగాయాలు కాగా, అందులో ఉన్న మరో వ్యక్తి నరసింహారెడ్డి అక్కడికక్కడే చనిపోయాడు. అతివేగంగా అజాగ్రత్తగా కారును నడిపిన విశాల్‌పై మృతుడు తండ్రి కృష్ణారెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

మహిళ అదృశ్యం

మాచారెడ్డి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామానికి మహిళ అదృశ్యమైనట్లు ఎస్ఐ అనీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కారంగుల స్వరూప తన భర్తతో గొడవ పెట్టుకుని ఇంట్లో ఎవరికి చెప్ప కుండా ఎటో వెళ్లిపోయింది. ఎక్కడా వెతికిన ఫలితం లేకపోవడంతో స్వరూప అక్క పీర్లపల్లి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్ కారు ఢీ.. పలువురికి గాయాలు

సాలూర, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంతరాష్ట్ర హైవే రోడ్డుపై మంగళవారం బైక్ కారు ఢీ కొట్టుకున్నాయి. బైక్ పై వస్తున్న వ్యక్తులకు తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

యువత చదువుతోపాటు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ఎడపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): యువత చదువుతోపాటు ఆధ్యాత్మిక చిందన అలవర్చు కోవాలని పిట్ల కృష్ణ మహారాజ్ భక్త బృందం అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రం లోని ఏస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదిన సందర్భంగా నోటు బుక్కులు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. దీంతోపాటు వడ్డేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠ శాల, అంగన్ వాడీ కేంద్ర విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సనా తన ధర్మాన్ని కాపాడటం కోసం, ధర్మ రక్షణ కొరకు కృషి చేస్తూ అందిరిలో భక్తి భావాలను పెంపొందిస్తూ హిందువులను సంఘటితం చేస్తున్న శ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి నర్సింలు, పిట్ల కృష్ణ మహారాజ్ శిష్య బృందం గంగా ప్రసాద్, రాజు, అశోక్ గౌడ్, రాజ్ కుమార్, యాదగిరి, దేవి సేట్, మంజుల ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కును అందజేస్తున్న నాయకులు

నందిపేట,సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవా రం ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ అందజేశారు. అనారోగ్యంతో బాధ పడుతున్న బాధితులు నీరడి చేపూరి ప్రశాంత్‌కు రూ.48వేలు 500, మాడ సాయమ్మకు రూ.40వేల 500, ధర్మయ్యకు రూ.60 వేలు చెక్కులను ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం పంపిణి చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుద ర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్, కాంతం చిన్నయ్య, ఎడ్డిగారి నిఖిల్, మన్నె సాగర్, తమ్మల దేవేందర్, అమర్, అబ్దుల్, సమద్, మంద విలాస్, మహేష్ తదితరులు ఉన్నారు.

ఆలూర్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ఆలూర్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండలం గుత్ప, రాంచంద్రపల్లి గ్రా మాలలో కాంగ్రెస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో భూమేశ్వర్, ఎర్ర పెద్ద ముత్తెన్న ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారి పరిస్థితిని గమనించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవతో పెద్ద ముత్తెన్న రూ. 60000, భూమేశ్వర్‌కు రూ.60 వేల చెక్కును అందజేశారు. అదేవిదంగా రామచంద్రపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బుద్ది శారద ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. వారిపరిస్థితిని వినయ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం నుంచి రూ. 34వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పొడవునా అడుగుకో గుంత

▸ చిన్న పాటి వర్షానికి అధ్వాన్నంగా రోడ్డు
▸ ప్రమాదకరంగా మారిన గుంతలు


గుంతలో నుంచి ప్రయాణిస్తున్న బస్సు

డొంకేశ్వర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని సిర్పూర్ - అన్నారం మధ్య రోడ్డు అధ్వానంగా ఉంది. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు బురదమయంగా మారి చెరువును తలపిస్తోంది.రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడుగుకో గుంత ఏర్పడి గుంతేదో రోడ్డు ఏదో అర్థంకాక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నడక దారిన వెళ్లే వారి పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. 15 యేళ్ల క్రితం వేసిన రోడ్డు కావడంతో అధ్వానంగా మారి ప్రజలకు నరకాన్ని చూపిస్తుంది.

రెండు గ్రామాలకు ఇదే ప్రధాన రోడ్డు

అన్నారం, సిర్పూర్ గ్రామాలకు సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డుపై నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు ఇతర ప్రైవేట్ వాహనాలు ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మీదుగానే మండల కార్యాలయ పనులు, వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తారు. 15 సంవత్సరాలుగా రోడ్డుకు మరమ్మతులు గాని రోడ్డు కొత్తది గాని వేయకపోవడంతో రోడ్డుపై భారీ గుంతలు ప్రమాదకరంగా ఏర్పడ్డాయి. దీంతో రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సివస్తుందని వాహనదారులు వాపోతున్నారు. అన్నారం, సిర్పూర్ గ్రామల రోడ్డు ఇంత ప్రమాదకరంగా మారిన ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడంలేదని పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ప్రమాదం జరగక ముందే ఈ మార్గంలో రోడ్డు వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపై భారీగా ఏర్పడిన గుంత

పెద్ద పెద్ద గుంతలతో ఇబ్బందిగా ఉంది



గుంతల రోడ్డుపై ప్రయాణం చేయడం ఇబ్బంది గా ఉంది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నడిపే క్రమంలో గుంతలలో నీళ్ల ఉం డడంతో గుంత లోతు ఏర్పడక అందులో పడి వాహనాలు చెడిపోతున్నాయి. కొత్త రోడ్డు తొందరగా వేయిం చాలి.

- చిలుకా రవి, సిర్పూర్ గ్రామం

సమస్యను త్వరగా పరిష్కరించాలి



ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు చేరడంతో వాహనాలపై వెళ్లేటప్పుడు ఎటు వెళ్ళాలో తెలియడం లేదు. గుంతల్లో నీరు నిలవడంతో గుంతలు ఎంత లోతుగా ఉందో తెలియక అందులో పడుతున్నాం. ఉన్నత అధికారులు స్పందించి సమస్యను పరిష్క రించాలి.

- ఎర్రం బోజారం, అన్నారం గ్రామం

పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలం కేటాయించాలి


హెగ్డోలిలో మాట్లాడుతున్న బోధన్ సబ్ కలెక్టర్

కోటగిరి,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించేందుకు స్థానికులు సహకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి స్థలాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. రైతు వేదిక పక్కన ఉన్న భూమిలో ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆయన సూచించారు. శిఖం భూమిలో స్థలం కేటాయిస్తే నిధులు మంజూరు కావని స్పష్టం చేశారు. అనువైన స్థలాన్ని కేటాయించాలని లేనిపక్షంలో నిధులు వెనక్కి వెళ్లిపోతాయన్నారు. త్వరితగతిన స్థలం పరిశీలించి కేటాయిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు చేపడతామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, సర్వేయర్ పోశెట్టి, మాజీ జడ్పీటీసీ శంకర్, పంచాయతీ కార్యదర్శి జగదీష్ తదితరులున్నారు.

పూల సాగుతో మంచి రాబడి

▸ పూలు ఆహ్లాదానికే కాదు ఆదాయనికి కూడా
▸ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి
▸ ఎకరానికి లక్షా యాభై వేల ఆదాయం


బుస్సాపూర్‌లో బంతి పువ్వుల సాగు

ఏర్గట్ల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చూడటానికి అందంగా కనిపించే బంతి, చామంతి వివిధ రకాల పూలు ఆహ్లాదానికే కాకుండా రైతులకు మంచి ఆధాయం కూడా తీసుకొస్తుందని ఉద్యానశాఖ అధికారులు తెలుపుతున్నారు. ఒక్క ఎకరంలో బంతి పూలు 50 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ఎకరనారు ఖర్చురూ.8వేల మొక్కలు, ఒక్కొమొక్కను రూ.మూడు చొప్పున రూ.25వేల అడుగు మందు, పైపాటుగా ఎరువులు, పురుగు మందులు, కూలీలు ఇతర ఖర్చులు కలుపుకుంటే ఎకరాకు మంచి దిగుబడి వస్తుందని రాబట్టవచ్చని, అన్ని ఖర్చులు పోను ఎకరాకు 50 క్వింటాళ్ల చొప్పున ఒక లక్ష నుంచి లక్షాయాభై వేల వరకు రైతులు ఆదాయం పొందవచ్చని అధికారులుతెలుపుతున్నారు.వచ్చేబతుకమ్మ,దసరా,దీపావళి, కార్తీక మాసం తర్వాత అయ్యప్ప దీక్షల కాలంలో ఎంతగానో పూల ఎంతగానో అవసరముంటుందని, కాబట్టి నెల రోజుల వయస్సు ఉన్న నారను ఇప్పుడు నాటుకుంటే మార్కెట్‌లో డిమాండ్ ఉన్న సమయానికి రైతుకు పంట చేతికి రావడం వల్ల రైతుకు తప్పకుండా అధిక లాభాలు పొందవచ్చు.

ఎకరాకు 8 వేల సబ్సిడీ వినియోగించుకోవాలి



తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన శాఖ సమీకృతఉద్యాన అభివృద్ధి పథకం కింద ఎకరా విడిపూల సాగు కోసం రైతు లకు రూ.8 వేల సబ్సిడీ ఇస్తుంది. దీని కోసం రైతుమొక్కల రసీదుతో పాటు ఎరువుల అలాగే పురుగు మందుల రసీదుతో ఉద్యానఅధికారి దగ్గర దరఖాస్తు చేసుకో వాల్సి ఉంటుంది.

- రుద్ర వినాయక్, డివిజనల్ ఉద్యాన అధికారి బాల్కొండ

పారుడు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

● జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రోహిత్‌రెడ్డి


కలిగోట్‌లో టీకాలు వేస్తున్న వైద్యాధికారి

జక్రాన్‌పల్లి,సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): గొర్రెలకు, మేకలకు పారుడు వ్యాధి నిరోదక టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు పారుడు నిరోదక టీకాల శిభిరం నిర్వహించారు. కలిగోట్‌లో జరిగిన ఈ శిభిరంలో గొర్రెలకు, మేకలకు రోహిత్‌రెడ్డి వ్యాధి నిరోదక టీకాలు వేశారు. ఈ రెండు గ్రామాల్లో కలిపి 1185 గొర్రెలకు, మేకలకు పారుడు వ్యాధి నిరోదక టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిణి డాక్టర్‌హర్షితరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్రరాజ్‌కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

మోర్తాడ్: మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 600 గొర్రెలు, మేకలకు ఉచిత పారుడు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ శిభిరంలో సుమారు 450 గొర్రెలు, 150 మేకలకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్‌రాజ్,సిబ్బంది థౌసిమ్, ప్రభాకర్, జీవాల పెంపకం దారులు సందీప్, చిన్నమల్లేష్, ముత్తెన్న పాల్గొన్నారు.

ప్రతీ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి

ఆర్మూర్,సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): ప్రతీ పాఠశాలలో కిచెన్‌గార్డెన్ ఏర్పాటుకు హెచ్‌ఎం చొరవ తీసుకోవాలని ఎంఈవో రాజగంగారాం సూచించారు.పట్టణంలోనిఎంఆర్‌సీలో మంగళవారం స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంపై హెచ్‌ఎంలకు శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎంలు టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదినం

రుద్రూరు,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి):మల్లారం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్ జన్మదిన వేడుకలను రుద్రూరు మండల కేంద్రంలో మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో మహారాజ్ జన్మదిన సందర్భంగా బుక్స్,పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాసుల ఉమా, మహేష్, చందా పోశెట్టి తదితరులున్నారు.

హెచ్‌ఎంలకు ఎస్ఎస్‌వీఆర్ పై శిక్షణ

మోర్తాడ్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వచ్ఛ ఏవంమ్ హరిత విద్యాలయ రేటింగ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో సమ్మిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీంట్లో పరిశుభ్రత, పారిశుద్యం గురించి యాప్‌లో నమోదు చేయాలని కోరారు. రిసోర్స్ పర్సన్ వినోద్ యాప్ పై శిక్షణ ఇస్తు పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పారిశుద్యం, చెట్లు నాటడం, కిచెన్ గార్డెన్, నీటి సంరక్షన, హ్యాండ్ వాష్ తదితర అంశాలను యాప్‌లో ఏ విధంగా నమోదు చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాదికారి సమ్మిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, వినోద్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం

వేల్పూర్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం మోతె గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఉండడానికి ఇళ్లు లేని తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఇళ్ల మంజూరు చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భగవాన్ దాస్, సురేష్, రాజేశ్వర్,రవికాంత్,రాజేందర్,శంకర్,గంగాధర్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో ఒకరి జైలు

నిజామాబాద్ లీగల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి):చెక్ బౌన్స్ కేసులో గౌతమ్ నగర్‌కు చెందిన సయ్యద్ సాధిక్ షరీఫ్ తన స్నేహితుని వద్దఅప్పుగా తీసుకొన్న డబ్బులు చేలించాలి లేనిచో ఒక సంవత్సరం జైలుశిక్ష వుంటుందని మొదటి ఆదనపుకోర్టు న్యాయాధికారి కుష్బూ ఉపాధ్యాయ మంగళవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే అంబర్‌పేటకు చెందిన తన స్నేహితుడు నాగభూషణం సాధిక్ షరీఫ్ అవసర నిమత్తం డబ్బులు అవసరం ఉందని తెల్పడంతో సాధిక్‌కు రూ.8,50,000/ ఎనిమిది లక్షల యాభైవేలు రూపాయలు నాగభూషణం తేదీ 14 సెప్టెంబరు 2020న ఇవ్వగా దానికి వడ్డీతో ఇస్తానని ఒప్పుకొని తేదీ 15 ఏప్రిల్ 2021న విజయాబ్యాంక్ పేర సాధిక్ తన చెక్‌ను నాగభూషణంకు ఇచ్చినారు. దానిని ఎస్‌బీఐలో నాగభూషణం వేయగా అది 17ఏప్రిల్ 2021 తన అకౌంట్ లో నగదు లేదు అని బౌన్స్ అయినది దానితో కోర్టులో కేసు వేయగా కోర్ట్ విచారణ అనంతరం న్యాయమూర్తి పై విదంగా తీర్పు చెప్పారు

ఎస్‌హెచ్ 11పై స్పీడ్ గన్ ఏర్పాటు

మాచారెడ్డి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఎస్‌హెచ్ 11రోడ్డుపై స్పీడ్ గన్‌ను మంగళవారం ఎస్సై అనీల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ స్పీడ్‌గన్ ద్వారా నిబంధనలు ఉల్లంగించి వేగంగా వెళ్లే వాహనాలకు జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. దింతో వాహనాల వేగాన్ని నియంత్రించవచ్చునని అన్నారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపిన, హెల్మట్ ధరించకపోయిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినులకు సన్మానం

ఆర్మూర్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన కేజీబీవీ విద్యార్థినిలను మంగళవారం పాఠశాలలో ప్రత్యేకాధికారిణి గంగమణి, ఉపాధ్యాయినిలు సన్మానించారు. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్ -17 పోటీల లో గౌరి బంగారు పతకం సాధించగా శరణ్య అండర్ -17 సాఫ్ట్‌బాల్ పోటీలలో రజత పతకం, ఉష్విని అండర్ -14 సాఫ్ట్‌బాల్ పోటీలలో బంగారు పతకం సాధించారు. వీరితో పాటు శిక్షణను ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయురాలు వీణను పాఠశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థినులను సన్మానిస్తున్న ప్రత్యేకాధికారిని

మైనార్టీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఆర్మూర్ టౌన్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి మైనార్టీ పాఠశాలలో మిగిలిన సీట్ల కొరకు ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నహేదా ఫిర్‌దోస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి మైనార్టీ విద్యార్థినిలు పాఠశాలకు వచ్చి ప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నూతన గ్రామ పంచాయతీకి భవన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న నాయకులు

ముప్కాల్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ భవనానికి వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద రవి మంగళ వారం భూమిపూజ చేశారు. ఎన్ ఆర్‌ఈజీహెచ్ కింద మంజూరైన గ్రామ పంచాయతీకి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవ రాజ్,లక్ష్మణ్, గంగారెడ్డి, శివశంకర్, వేణుగౌడ్, రాజేశ్వర్, పంచాయతీ సెక్రటరీ రాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థికి సైకిల్ అందజేత

ముప్కాల్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామం నుంచి బాల్కొండ మండలం కిసాన్‌నగర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రతీ రోజు విద్యార్థిని మీనాక్షి 4 కిలోమీటర్లు మేర కాలినడకతో వెళ్తున్న విషయాన్ని గమనించిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీనాక్షి విద్యార్థికి సైకిల్‌ని అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం లయన్స్‌క్లబ్ బృందం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈవ్ టీచింగ్ చేస్తే షీటీంకు సమాచారం ఇవ్వాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ముప్కాల్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీచింగ్ చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలని సబ్ డివిజన్ షీటీం కానిస్టేబుల్ విఘ్నేష్, సుమతి సూచించారు. మంగళవారం బాల్కొండ మండలంలోని కిసాన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైం, షీటీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ఇవ్ టీచింగ్, వేదింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన పోలీస్ నంబర్ 8712659795కి సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

సాలూర,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): సాలూర మండల బీజేపీ అధ్యక్షుడు రావుబా గంగాధర్ ఆధ్వర్యంలో మంగళవారం తగ్గెల్లి ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు, కలర్స్ పండ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. బీజేపీ బోధన్ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధ్యక్షుడు పేర్కొన్నారు. సాలూర మండల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తరపున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రాజు, పాండురంగ యాదవ్, పోశెట్టి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కోటగిరి,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన మేస్త్రీ దేవుగొండ ఇటీవల సెల్‌ఫోన్ పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్‌లో పరిశీలించి పోగొట్టుకున్న ఫోన్‌ను స్వాధీనం చేసుకుని మంగళవారం బాధితుడికి సెల్‌ఫోన్ అందజేశారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఎవరైనా పోగొట్టుకుంటేఒరిజినల్ బిల్లుతో పాటు ఐఎంఈ నెంబర్లతో ఫిర్యాదు చేస్తే సీఈఐఆర్ పోర్టల్‌లో వారి వివరాలు నమోదు చేస్తామన్నారు. పోర్టల్‌లో నమోదు చేసిన వెంటనే ఫోన్‌ఆన్ అవ్వగానే తమకు సమాచారం వస్తుందన్నారు. ఫోన్‌నుట్రేజ్‌చేసి రికవరీచేసి బాధితులకు అందజేస్తామన్నారు.

రైతులకు యూరియా సరఫరా చేయడంలో చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

భీమ్‌గల్ రూరల్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసి యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని చెప్పడం సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆరే రవిందర్ అన్నారు. మండలంలోని బాబాపూర్ గ్రామంలో మంగళవారం రేషన్ దుకాణాలను ఆయన కార్యక ర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ రేషన్ కార్డులకు కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల ఉచిత బియ్యం ఇస్తే కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యం ఇస్తూ గొప్పలు చెప్పుకుం టుందన్నారు. ఈ సమావేశంలో నర్సయ్య, కిషన్ రామ కృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు


అవార్డులు అందుకున్న కుకునూర్ ఉపాధ్యాయులు


పాలెంలో ..


రెంజల్‌లో ..

వేల్పూర్/మోర్తాడ్/రెంజల్, సెప్టెంబరు, 9(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన గెజిటెడ్ ఉపాధ్యాయుడు హరిచరణ్, వి. గంగాధర్, మోతె పాఠశాలకు చెందిన నంబి శ్రీనివాస్ లు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు. మంగళవారం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీఈవో అశోక్ చేతుల మీదుగా వారు అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు.రెంజల్ మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మీ కోసం మేము సేవ సంస్థ అధ్యక్షులు రఘుపతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో ఇద్దరిని ఉత్తమ ఉపాధ్యాయులు సాయన్న, రాజేశ్వర్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు సోమలింగం గౌడ్, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం సవిత, వీడీసీ చైర్మన్ బాబన్న, వీడీసీ మాజీ చైర్మన్ లింగన్న యాదవ్, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రభాకర్, రాజేశ్వర్,రాములు,రాధ,సంధ్య,లక్ష్మి,పాల్గొన్నారు. మోర్తాడ్ మండలంలోని పాలెంలోఉపాధ్యా య దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఉపాధ్యా యు లను పాలెం ఆదర్శ రైతు కుంట శ్రీనివాస్, వి ద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మా నిం చారు. విద్యార్థులు భవిష్యత్తు లో అభివృద్ధి స్థానంలో ఉన్నట్లయితే అవే గురు దక్షణ అని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు నర్సింహస్వామి, చంద్రశేఖర్, రాజేందర్ , త్రివేణి, మమత, సైఫ్అలీ ను సన్మానించారు



మద్నూర్ కేజీబీవీలో భోజనాల కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న విద్యార్థినులు

ఆహా.. ఏమి రుచి..

మద్నూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బాలికల అభ్యున్నతికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కేజీబీవీలు బాలికలకు నాణ్యమైన, ఉచిత విద్యను అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది నిరు పేద విద్యార్థినులకు ఆసరాగా నిలుస్తున్నాయి. బాలికల ఆరోగ్యంపై నిర్వహించిన సర్వేలో విద్యార్థినులు పౌష్టికాహార లోపంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది. ఈ క్రమంలో వారికి పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కేజీబీవీలలో మెస్ చార్జీలు పెంచి విద్యార్థుల ఆహార మెనూలో మార్పులు చేపట్టింది. దీంతో ఈ ఏడాది విద్యా సంవత్సరం 2025-26 నుంచి విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం ఆహారం అందజేస్తున్నారు.ఈసారి నెలకు రెండు సార్లు మటన్,ఐదు సార్లు గుడ్లు మెనూలో చేర్చడంతో విద్యార్థినుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేజీబీవీల్లో కొత్త మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిం చేందుకు వం ట కార్మికులకు శిక్షణ కూడా ఇవ్వడం జరి గింది. కేజీబీవీలలో విద్యను అభ్యసించే విద్యార్థి నులకు కొత్త ఆహార మెనూ ప్రకారం నెలకు 6, 7వ



వంటకు తాజా కూరగాయలు

తరగతి విద్యార్థినులకు రూ.1330, 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు రూ. 1540, ఇంటర్ విద్యార్థినులకు రూ.2,100చొప్పున ఖర్చు చేస్తుంది. అధికారులు నిత్యం పర్య వేక్షణ చేస్తే మాత్రమే మెనూఅమలు పక్కా గా ఉంటుందని పలువురు అభిప్రాయప డుతున్నారు.

● కొత్త మెనూ ప్రకారం ఇలా

వారంలో ఉదయం పూట టమాటా కిచిడి, సాంబారు, రాగి జావా, బూస్ట్, పా లు, పూరి, ఉప్మా, పులిహోర, బోండా వడ, చపాతి, జీరా రైస్, అరటిపండు, అందజే యాలి. మధ్యాహ్నం టమాట పప్పుతో కూడిన అన్నం, నెయ్యి, రసం, పెరుగు, ఉడక బెట్టిన గుడ్డు, చికెన్ సాయం త్రం ఉడకబెట్టిన శనగలు, కోడి గుడ్డు, బజ్జి, బెల్లం పల్లీలు, అల్లం చాయ్ మిల్లెట్ బిస్కెట్లు, పకోడీ ఇవ్వాలి. రాత్రికి వివిధ రకాల కూరలతో తయారుచేసిన అన్నం, సాంబారు, మజ్జిగ వడ్డించాల్సి ఉంటుంది. దీంతో పాటు నెలలో రెండుసార్లు మటన్, ఐదు సార్లు గుడ్లు, ప్రతి రోజు నెయ్యి ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాలో 19 కేజీబీవీలు. కామారెడ్డి జిల్లాలో మొత్తం 19 కేజీబీవీలు ఉండగా 13 కేజీబీవీలలో ఇంటర్ వరకు ఉన్నాయి. మిగతా ఆరు కేజీబీవీలలో ఆరవ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థినిలు చదువుకుంటున్నారు.

కేజీబీవీలో పౌష్టికాహారం అందుతుంది



కామారెడ్డిజిల్లాలోనికేజీబీవీలలో బాలిక లకు పౌష్టి కాహారం అందు తుంది. అదే విధంగా వారి అభ్యు న్న తికిబాటలు వేసేలా ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రా రంభం నుంచి కొత్తమెనూ అమలు చేస్తు న్నాం. కొత్త మెనూ అందించే ఆహార పట్టిక ను ప్రదర్శ నకు ఉంచాలని స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశాం.

– సుకన్య, జీసీడీవో

పనిలో ఉత్తములకు పట్టాభిషేకం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో

సదాశివనగర్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కార్యదీక్ష, సమయ పాలన, చక్కటి విద్యాబోధన, విధుల పట్ల అంకితభావం ప్రదర్శించిన 18మంది ఉపాధ్యాయులను మండల విద్యాధికారి యోసెఫ్ ఎంపిక చేసి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు ఎం.దామోదర్, కె.రాములు, జె.సరిత, సీ.రమేష్, సి.సదానంద్, ఎస్.రాజు, ఎం.శ్రీధర్‌రెడ్డి, వి.కృష్ణాకర్ రావు, సిహెచ్.అనురాధ, ఎం.మహేష్, ఎం.లింగం, కే.సునీత, షాకీర్ మహమ్మద్, ఎం.నాగసుష్మ, పి.అలేఖ్య, ఎం.సౌజన్య, బి.స్రవంతి, ఎస్.ప్రత్యూషను వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా వారు విద్యార్థులకు మరింత ఉన్న సేవలను అందించాలని సూచించారు.

పోడు భూములకు రుణాలివ్వాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఏబీఎస్ఎస్ నాయకులు

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 09 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో గల పోడు భూములకు పట్టాలు లేనందున పంట సాగుకు అవసరమైన రుణాలు ఇవ్వాలంటూ మంగళవారం మండల ఏబీఎస్ఎస్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ మేనేజర్ గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎస్ మండల అధ్యక్షులు విజయ్ రాథోడ్ మాట్లాడుతు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోడు భూములను గిరిజనులు ఎన్నో సంవత్సరాలుగా పంటలు వేసి సాగు చేస్తున్నారని, పంట సాగు చేసేందుకు అవసరమైన రుణాలను బ్యాంకు వారు అందజేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములను ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వీటిని పట్టాలు లేనందున రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు వెనుకడుగు వేస్తున్నారన్నారు. గిరిజనులను ఆదుకునేందుకు ప్రభుత్వం బ్యాంకర్లు పంట రుణాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాందేవ్, మండల యూత్ అధ్యక్షుడు పవన్, ప్రధాన కార్యదర్శి సవాయిసింగ్, నాయకులు కాశీనాథ్, దుర్గాదాస్, లక్ష్మణ్, మంగ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే.. ప్రాణాలు గాలిలోకి..

» మంజీరా వంతెనపై పొంచి ఉన్న ప్రమాదం » పాఠశాల బాల బాలికలు తస్మాత్ జాగ్రత్త
» భారీ వాహనాలను నిషేధించిన అధికారులు » 20రోజులుగా ఈవంతెనపై స్తంభించిపోయిన రాకపోకలు

నిజాంసాగర్,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): పాఠశాలలకు వెళ్లి బాలబా లికను తస్మాత్ జాగ్రత్త...అదమరిస్తే ప్రాణాలు గాలిలోకి పాఠశాలల బాలబాలికలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కు మంటూ వెళ్లాల్సి వస్తోంది. అధికారు లు పాలకులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ ఉన్నారు. నిజాంసాగర్ మండల కేంద్రానికి ఆమడ దూరంలో మంజీరా నదిపై పూర్వకాలం నిర్మించిన వంతెన. ఈ వంతెన నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతం నుంచి ఆగస్టు 18 నుంచి సెప్టెంబరు 7వ తేదీ వరకు భారీ వరద నీరురావడంతో నీటిపారుదల శాఖ అధికారులు వీఆర్ నెంబర్ ఐదు గేట్లలోని తొమ్మిది గేట్లు ఎత్తి భారీ గేట్ల ద్వారా విడుదల చేస్తారు. భారీ వరద నీరు వంతెన పైనుంచి ఉధృతంగా ప్రవహిం చింది. ఈ వరద తాకిడికి వంతెన ఇరుపక్కల ఉన్న రైలింగ్ పిల్లర్లతో సహా పైపులు కొట్టుకు పోవడం వంతెన బీటలు వాడడమే కాకుండా ఇరుపక్కల రైలింగ్ ఇరిగి కొట్టుకపోయింది. ఈ వంతెన ప్రమాదం పొంచి ఉందని నీటిపారుదల శాఖ అధికారులు భారీ వాహనాలను నిషేధిం చారు. ఈ వంతెనపై నుంచి ఆదర్శ, నవోదయ పాఠశాలలకు విద్యార్థులు వెళుతూ ఉంటారు. నవోదయ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటికే సెలవులు ప్రకటించారు. నిజాం సాగర్ వరద గేట్లను ఈనెల 8వ తేదీన మూసివేశారు. మంగళవారం నుంచి ఈ వంతెనపై పదచారులకు కాలినడకన వెళ్లేం దుకు అనుమతిని ఇచ్చారు. మంగళవారం నుంచి ఆదర్శ పాఠశాలల్లో విద్యాభ్యాసాన్ని పునర్ ప్రారంభించారు. విద్యార్థులు కాలిన డకన పాఠశాలకు వెళుతున్నారు. నీటిపా రుదల శాఖ వంతెన ఇరు పక్కల ఇసుక బస్తాలు, కర్రలు బిగించి తాడును అమర్చా రు. కానీ ఈ వంతెనపై ఆదమరిస్తే ప్రమా దాలైనని పాఠశాల విద్యార్థి విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. ఈ వంతెన నిర్మాణం చేపట్టి వంద సంవత్సరాల పైబడి అవుతున్నప్పటికీ పాలకులు, అధికా రులు వంతెన స్థానంలో నూతనంగా వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించకపోవడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యకమవు తున్నాయి. నవోదయ పాఠశాలకు నిత్యవసర సరుకులు ఈ వం తెనపై నుంచే తీసుకు వెళ్లాల్సి వస్తుంది. ఈ వంతెన శిథిలావస్థకు చేరి కూలెం దుకు సిద్ధంగా ఉన్న పాలకులు పట్టించుకు నే పాపాన పోవటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. వంతెన పైనుంచి అచ్చంపేట, ఆరేపల్లి,



వంతెనకు రెయిలింగ్ ఫిల్లర్ల పునాదులు కూలిన దృశ్యం

బ్రాహ్మణపల్లి, పెద్ద ఆరేపల్లి, చిన్నా ఆరే పల్లి, సంగారెడ్డి జిల్లా మాసాన పల్లి గ్రామాలకు ఇదే ప్రధాన రహదారి కావడం విశేషం ఇప్పటికైనా స్పందించి నవోదయ ఆదర్శ పాఠశాలతో పాటు గ్రామాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం తాత్కా లిక మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుం డా నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రమాదాల నివారణకు స్పీడ్ గన్ ఏర్పాటు



స్పీడు గన్‌లో వాహనాల వేగం పరిశీలిస్తున్న ఎస్సై

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు గాను స్పీడ్ గన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ అరుణ్ కుమార్ తెలిపారు. మంగళ వారం సాయంత్రం మండలంలోని బేగంపూర్ చౌరస్తా వద్ద 161వ జాతీయ రహదారిపై స్పీడ్ గన్ పనితీ రును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మా ట్లాడుతూ.. జాతీయ రహదారులపై వాహనాలు పరిమితి ఉన్న విధంగా నడపాలని,కొంతమంది వాహనాలను పరిమితికి మించిన వేగంతో నడపడం వలన ప్ర మాదాలు జరిగిప్రాణనష్టం జరుగుతుందన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



వీరాపూర్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

బీర్కూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి అనిల్ కుమార్ లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం ఆయన బీర్కూర్ మండలం వీరా పూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరిత గతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని హరితహారం, కంపోస్టు షెడ్డు, సబ్ సెంటర్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడిఓ మహబూబ్, జీ పి కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

భిక్కనూరు,మహమ్మద్‌నగర్‌లో ఎఫ్‌ఎల్‌ఎన్ మేళా

భిక్కనూరు/మహమ్మద్‌నగర్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్‌ఎల్‌ఎన్) మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయాగ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన ఉపకరణాలు ప్రదర్శించగా ఎంఈవో రాజ్‌గంగారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాం ప్లెక్స్ హెచ్‌ఎంలు, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహమ్మద్‌నగర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి టీఎల్‌ఎం మేళాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు మేళాలో బాగంగా బోధన ఉపకరణాలను ప్రదర్శించగా ఎంఈవో అమర్ సింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం మధుసూదన్



టీఎల్‌ఎం మేళాలో బోధన సామగ్రి ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

రాజు, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నిజాంసాగర్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా పాఠశాలలో విద్యాబోధనలో ప్రప్రథమంగా నిలిచిన ఏడుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయు లుగా విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. మంగళ వారం మండల విద్యాశాఖ కార్యాలయ సమావేశం గదిలో ఉత్తమ ఉపాధ్యాయులకు పూల మాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని ఏడు పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలను ఆయా పాఠశాలల్లో ఉత్తమ విద్యను అందించిన వారిని ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి తెలిపారు జడ్పీహెచ్ఎస్ మల్లూరు పాఠశాలలో ఎండి గౌస్ జీహెచ్ఎస్ నిజాంసాగర్‌లో పి. విజయ కుమార్ జిల్లా పరిషత్ హై స్కూల్ అచ్చం పేటలో రమాదేవి, ఎంపీ యుపిఎస్ పాఠశాల మాఫీలో షమీనా బేగం, ఎంపీపీఎస్ నిజాంసా గర్‌లో



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

ఎస్. రాజు ఎంపీపీఎస్ సుల్తానగర్‌లో ఎన్జ స్వాతి కస్తూర్బా విద్యాలయంలో జి. సవిత, సిఆర్‌టిలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రమీల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి ఎంపీడీవో గంగాధర్, పిఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షుడు సంతోష్ కుమార్, ప్రధానకార్యదర్శి జి.సురేందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రైవేట్ ప్రాక్టిషనర్లపై ప్రత్యేక అధికారుల నిఘా

● మండల వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ రోహిత్‌గౌడ్



మాట్లాడుతున్న డాక్టర్ రోహిత్‌గౌడ్

నిజాంసాగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ప్రాక్టీషనర్లపై ప్రత్యేక అధికారుల నిఘా ఉందని నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని డాక్టర్ రోహిత్ గౌడ్ తెలిపారు. మంగళ వారం నిజాంసాగర్ మండలంలో పనిచేస్తున్న ప్రైవేట్ ప్రాక్టీషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకా రం వైద్యం చేయాలని, కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని ఆయన అన్నారు. ప్రైవేట్ ప్రాక్టీషనర్లు తమ వద్దకు వచ్చే రోగులకు సెలైన్‌తో పాటు ఇంజక్షన్లు, మత్తుమందులు రోగులకు ఇవ్వరాదని ఆయన సూచించారు. యాంటీబెయిటిక్స్ మం దులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వరాదని ఆయన అన్నారు. ప్రైవేట్ ప్రాక్టీషనర్లు, స్కానింగ్ రక్త పరీక్షలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రైవేట్ ప్రాక్టీషనర్లు ఇలా చేసినట్లయితే చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య సిబ్బంది తో పాటు ఆయా గ్రామాల ప్రైవేట్ ప్రాక్టీషనర్లు ఉన్నారు.

పాఠశాల మౌలిక సౌకర్యాలపై శిక్షణ

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలల్లో గల మౌళిక సౌకర్యాలపై ఉన్నత పాఠశాలలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ రాజు మాట్లాడుతు పాఠశాలలో గల వసతులపై స్వచ్ఛ ఏవం విద్యాలయ రేటింగ్‌పై అవగాహన కల్పించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహ ణ, ఇతర సౌకర్యాలపై సంబంధిత ప్రధానోపాధ్యాయులు వాటి విని యోగం, స్థితిగతులపై ఆన్‌లైన్‌లో పొందుపర్చడం తదితర వాటిపై శిక్షణ కల్పించారు. వీటి ఆధారంగా వివిధ పాఠశాలలకు రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని మాస్టర్ ట్రైనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ప్రవీణ్ కుమార్, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కూలిన ఇండ్లను, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



మల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నిజాంసాగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలం మల్లూరు, జక్కాపూర్, వడ్డేపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల కృష్ణ భారీ వర్షాలకు కూలిన ఇళ్లను నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను ఎంపీడీవో గంగాధర్ మంగళవారం పరిశీలించారు. జక్కాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌కు విచ్చేశారు. శిశువులకు మెనూ ప్రకారంగా భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. మల్లూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

14న పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

భిక్కనూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదవతరగతి 1989-90 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఈ నెల 14న మండలంలోని పెద్దమల్లారెడ్డి వారభద్ర ఫంక్షన్ హాల్‌లో పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పూర్వవిద్యార్థి, కామారెడ్డి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అతిమాముల శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి గురువులు, బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి గురువులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతన మార్గదర్శకాలతో పక్కాగా ఉపాధి పనులు

» ఈనెల 15 నుంచి అమలు
» నూతన మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం
» పనులు, కూలీల గుర్తింపునకు కఠిన నిబంధనలు
» పనికి ముందు, తరువాత ఫోటోల అప్‌లోడ్

మద్నూర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అక్రమాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఈ మేరకు గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ గత నెల 8న సర్క్యూలర్ జారీ చేసింది. ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేందుకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్ లో మార్పులు చేశారు. ప్రధానంగా కూలీల హాజరును రెండు సార్లు ఫోటోలతో నమోదు చేయడం తప్పనిసరి చేశారు. ఈ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ఈ కేవైసీ విధానములు అమలు చేస్తుంది.

● మల్టీ లెవల్ వెరిఫికేషన్

ఫీల్డ్ అసిస్టెంట్లు పని ప్రదేశానికి వెళ్లి ఫోటోలు తీసి అప్‌లోడ్ చేస్తారు. పంచాయతీ కార్యదర్శులు ఫోటోల నాణ్యత సరిపోలికలను తనిఖీ చేస్తారు. మండల, జిల్లా స్థాయి అధికారులు కనీసం 20 శాతం ఫోటోలను మానువల్‌గా పరిశీలించి నిర్ధారిస్తారు. దీంతో తప్పుడు ఫోటోలు లేదా ఒకే ఫోటో మళ్లీ మళ్లీ అప్‌లోడ్ చేస్తే సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది.

● ఈకేవైసీ ధ్రువీకరణ

ఈకేవైసీ విధానంతో కూలీలను మరింత ఖచ్చితత్వంతో గుర్తించే అవకాశం కలుగుతుంది. కూలీల ఆధార్ వివరాలతో ఫోటోలను సరి పోల్చి వ్యక్తిగత ధ్రువీకరణ చేస్తారు. రెండు ఫోటోలు సరిపోలేకపోయినా ఆధార నెంబర్ కలవకపోయినా వేతనాలను నిలిపి వేసే అవకాశం ఉంటుంది.



ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలు

మాన్యువల్ బ్యాకప్‌కు అనుమతి. గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ ఇంటర్నెట్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అలాంటి సమయాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మాన్యువల్ మాస్టర్ రోల్స్ ద్వారా హాజరు నమోదు చేయొచ్చు కానీ అందుకు ప్రతి డాక్యుమెంటేషన్ సాక్షాలు, ఫోటోలు తప్పనిసరి. ఆ తర్వాత సిగ్నల్ వచ్చినప్పుడు ఆ వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

● తాజా నిబంధనలు ఇవి

కొత్త సర్క్యూలర్ ప్రకారం ప్రతిరోజు కూలీల గ్రూపు ఫోటోలను రెండుసార్లు తీసి ఎన్ఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పని ప్రారంభ సమయంలో ఉదయం 9 గంటల లోపు మొదటి ఫోటో, పని ముగిసిన తరువాత సాయంత్రం నాలుగు గంటల తరువాత రెండో ఫోటో తీసి అప్ డేట్ చేయాల్సి ఉంటుంది. హాజరు పని సమయాన్ని ఖచ్చితంగా నమోదయ్యే అవకాశం కలుగుతుంది. దీంతో నకిలీ హాజరు లేదా తప్పుడు ఫోటోల అప్ లోడ్‌కు అవకాశం ఉండదు.

● శిక్షణ అవగాహన అవసరం

ఎన్ఎంఎంఎస్ యాప్‌లో తీసుకొచ్చిన నూతన విధానాలు రెండు ఫోటోలు, ఈ కేవైసీ మల్టీ లెవెల్ వెరిఫికేషన్ వంటి ప్రక్రియల ద్వారా పారదర్శకత పెరుగుతుంది. ఈ విధానం అక్రమాలను అరికట్టడంలో సహాయ ఎడుట, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ ఇంటర్నెట్ అంతరాయాలు ఏర్పడుతుంటాయి. అప్పుడు ఫోటోలు అప్ లోడ్ చేయడంలో ఇబ్బందులు తలెత్తిఅవకాశం ఉంటుంది. కూలీలకు వేతనాలు ఆలస్యం కావచ్చు, రెండు ఫోటోలు మల్టీ లెవెల్ తనిఖీల వల్ల పనిబారం పెరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్లు అభిప్రాయపడుతున్నారు. అందుకోసం వారితో పాటు కూలీలకు కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించాల్సి ఉంది.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి

వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఏఎంసీ చైర్మన్

మోపాల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మంగళవారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పాలక వర్గం సభ్యులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని మంత్రి అభినందించారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని సూచించారు.

మెడికల్ కాలేజీని సందర్శించిన గడుగు గంగాధర్



గడుగు గంగాధర్‌ను సన్మానిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా మెడికల్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ సందర్శించారు.. జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీని సందర్శించి కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజుల క్రితం జరిగిన ర్యాగింగ్ సంఘటనపై ఆరా తీశారు. కళాశాలలో ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా చూడాలని ప్రిన్సిపల్ ని కోరారు. మొదటిసారిగా కళాశాలను సందర్శించిన వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌ను ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులు



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గాజుల్‌పేట్‌లో గల కాళోజి విగ్రహానికి సంఘ ప్రధాన కార్యదర్శి రమేష్ కులకర్ణి ఇతర సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి తెలంగాణ సాహిత్య ఉద్యమకారుడు కాళోజీ అని కొనియాడారు. బ్రాహ్మణ ముద్దుబిడ్డ బహుముఖ ప్రజ్ఞాశాలి తెలంగాణ యాసా భాషా సాహిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి కాళోజీ అని అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి మిలింద్ కుమార్, సంఘ సభ్యులు రమేష్, లక్ష్మీనారాయణ భరద్వాజ్, లక్ష్మణ్‌రావు వైరాగర్, మేడిచర్ల శ్రీనాథ్ రాజు, మల్లికార్జున్, బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్ల అందజేత



కిట్లను అందజేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9:(ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా మంగళవారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ కార్యాలయంలో టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా అంజనేయులు మాట్లాడుతూ టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి మా వంతు సహాయంగా న్యూట్రిషన్ కిట్లను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ అరుణ్ బాబు, డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, లక్ష్మణ్,డీపీపీఎం నరేష,విజయమాల, ఓల్డ్‌ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నవీన్, సిబ్బంది ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

ధర్పల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్ర శివారులోగల శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా కేంద్రంలోగల ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆలయ కమిటీ మీద స్థలాన్ని మొదటగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. రిజిస్ట్రేషన్ అనంతరం దేవాదాయ శాఖ నుంచి నిధులు విడుదలకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, మిట్టపల్లి గంగారెడ్డి, మనోహర్‌రెడ్డి, చెలిమెల శ్రీనివాస్, గంగాధర్, సురేష్, స్వామి, కమిటీ సభ్యులు ఉన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

సిరికొండ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు సిరికొండ సత్యశోధక్ పాఠశాల యాజమాన్యం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పెద్ద వాల్గోట్ గ్రామంలో సుమారు 8 కుటుంబాలకు ఈ సరుకులను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, మాజీ సర్పంచ్ గద్దల గంగాదాస్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదారి నర్సారెడ్డితో కలిసి సరుకులను పంపిణీ చేశారు.

నేడు సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపికలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డీఎస్ఏ మైదానంలో ఉదయం పదిగంటలకు సబ్ జూనియర్స్ బాస్కెట్బాల్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్ బొబ్బిలి నరేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు 01-01-2012 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. క్రీడాకారులు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని వారు కోరారు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 12న కేవిబిఆర్ ఇండోర్ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఎంపికలకు పంపనున్నట్లు వారు తెలిపారు. ఇతర వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ నిఖిల్ 9160036040 కు సంప్రదించాలని కోరారు

ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి



కాళోజీ విగ్రహానికి పూలామాల వేస్తున్న కలెక్టర్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. అంత కు ముందు వర్ని చౌరస్తాలో గల కాళోజీ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

ప్రజా కవి కాలోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు జిల్లా కేంద్రంలోని బోయిగల్లిలో గల కాళోజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ విజీ గౌడ్ జడ్పీ మాజీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు దండు శేఖర్ రంగు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

నందిపేట: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో మంగళవారం జేపీసీ ఆధ్వర్యంలో ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మండల జేపీసీ చైర్మెన్ కె గంగాధర్, సభ్యులు సిలిండర్ లింగం, మెడికల్ గంగాధర్, ఎస్‌వి సతీష్, బొడ్డు భూమేష్, శ్రీనివాస్ గౌడ్, ఎండ్రియాల గంగాధర్, కొందపురం భోజన్న, చింత శ్రీనివాస్, హోటల్ ప్రసాద్ ఉన్నారు.

ఆర్మూర్: మండలంలోని వివిధ పాఠశాలల్లో కాళోజి జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. పెర్కిట్‌లో హెచ్‌ఎం శ్రీనివాస్ కాళోజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీభాషిత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కాళోజీ జయంతిని నిర్వహించారు. కాళోజీ చిత్ర పటానికి ఎంపీడీవో శివాజీ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఏర్గట్ల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాళోజి జయంతిని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు చిమ్మపుడి ఫౌండేషన్ వారి ప్రశంస పత్రాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ, రాజ నర్సయ్య, శ్రీనివాస్, రాజేందర్, గంగ మోహన్, ట్వింకిల్, నరేష్, జ్యోతి, సమిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్, బాల్కొండ మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు బట్టు రాజేశ్వర్, రవి కుమార్, ఉపాధ్యాయులు గంగారాం, రాజేం దర్, దన్‌పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ టౌన్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వ్యాసరచన, పాటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు.

మోర్తాడ్: మండలంలోని పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాష ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కవితల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. అంతేకాక విద్యార్థులచే నాటిక కూడా వేయించారు. కవులు, కళాకారుల గురించి తెలుగు ఉపాధ్యాయురాలు త్రివేణి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జలవికాసం పథకం లబ్ధిదారులను గుర్తించాలి

● కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టలో వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అర్హులైన గిరిజన పోడు పట్టాదారులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఇందిర సౌరగిరి జలవికాసం పథకం ద్వారా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన గిరి జల వికాసం పథకం అమలుపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు దిశనిర్దేశం చేశారు. జిల్లాలోని 15 మండలాల్లో పోడు భూములలో పంటలు సాగు చేసుకుంటున్న 5009 మందికి 10172 ఎకరాలకు సంబంధించి ఆర్‌వోఎఫ్‌ఆర్ కింద పట్టాలు అందించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన పోడు భూముల్లో సాగునీటి వసతి కల్పన కోసం సౌర గిరి జల వికాసం పథకం కింద దశల వారిగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తొలిదశ లబ్ధిదారుల ఎంపిక కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌరగిరి జల వికాసం పథకం పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం పక్కాగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎఫ్‌వో వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్‌డీవో సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం పనితీరుపై కలెక్టర్ సమీక్ష

సుభాష్‌నగర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం పనితీరుపై కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సమీక్ష నిర్వహించారు. నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ విభాగాల అధికారులతో కలెక్టర్ సమావేశమై పన్ను వసూళ్లలో ప్రగతి, న్యూ అసెస్‌మెంట్, మ్యూటేషన్, దరఖాస్తుల ఫైళ్లను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘ కాలం నుంచి పలు మ్యూటేషన్ ఫైళ్లు పెండింగ్‌లో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వాటి విషయమై సంబంధిత జోన్‌ల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను ప్రశ్నించారు. సత్వరమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని నగర పాలక సంస్థకు ఆదాయం కూడా సమకూరుతుందని కలెక్టర్ సూచించారు. పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వంద శాతం పన్ను వసూళ్లు జరగాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అనుమతులు క్రమబద్ధీకరణ, ఎల్‌ఆర్‌ఎస్, ఇంజనీరింగ్ పనుల పురోగతి తదితర అంశాలకు సంబంధించిన పనితీరును సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు. వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, అడిషనల్ కమీషనర్ రవీంద్రసాగర్, డిప్యూటీ కమీషనర్ రవిబాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

7వ పోలీస్ బెటాలియన్‌లో ఆరోగ్య శిబిరం



మాట్లాడుతున్న డాక్టర్ రాజశ్రీ

డిచ్‌పల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇందల్వాయి పరిధిలో గల డిచిపల్లి మండలంలోని 7వ పోలీస్ బెటాలియన్ టి.బి ముక్త్‌భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రాజశ్రీ ప్రజలందరికీ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా వారానికి మించి దగ్గు జ్వరముతో బాధపడుతున్నట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 60 సంవత్సరలపై బడిన వారు, డయాబెటిక్‌తో బాధపడుతున్న వారు, పొగత్రాగే వారు, మద్యం సేవించే అలవాటు ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధిగ్రస్తులు యొక్క కుటుంబ సభ్యులు మరియు ఇంటింటికి వెళ్లి దగ్గు, జ్వరంతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. 150 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి అందులో 80 మందికి ఎక్రే తీశారు. 30 మంది రోగులకు తెమడ పరీక్షలు నిర్వహించడం జరిపారు. ఈ కార్యక్రమంలో బేటాలియన్ కమండెంట్ పి.సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ శరత్, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ అవంతి, బెటాలియన్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుపమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యధికారి డాక్టర్ షారోన్ షైని క్రిస్టినా, జిల్లా టీ.బి కోఆర్డినేటర్ రవి, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డాక్టర్ అరుణ్, స్వప్న, మిట్టపల్లి సుచరిత, ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాలం, రాజేందర్, టీ.బి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ పద్మ, హెల్త్‌విజిటర్ సోమశేఖర్, డిఇఓ శంకర్ రాథోడ్, ల్యాబ్ టెక్నీషియన్ సాయికిరణ్, గౌతమి, ఆరోగ్య కార్యకర్త అరుంధతి, సంధ్య, ఆశా కార్యకర్తలు లక్ష్మి అరుణ, వనిత, సరిత పాల్గొన్నారు.

బీడీ కార్మికుల పీఎఫ్ ఖాతాలో డబ్బులు జమ చేయాలి

డిచ్‌పల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బీడీ కార్మికులు తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి బీడీలు చేస్తున్న పీఎఫ్ ఖాతాల్లో మాత్రం డబ్బులు జమ కావడం లేదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. మంగళవారం డిచ్‌పల్లిలోని తాజ్ బీడీ కార్యాలయం ముందు బీడీ కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాజ్ బీడీ వల్ల మహిళలు అనారోగ్యానికి గురవుతున్నప్పటికీ బతుకును ముందుకు నడిపియ్యడంలో భాగంగా బీడీలు చేస్తున్నారని పీఎఫ్ ఖాతాల్లో మాత్రం డబ్బులు జమ కావడం లేదని అన్నారు. రెండు నెలల క్రితం ఢిల్లీలో జరిగిన చర్చల్లో హామీ ప్రకారం తాజ్ బీడీ కంపెనీ యాజమాన్యం బీడీ కార్మికుల డబ్బులను జమ చేసేలా చూడాలని అన్నారు. పీఎఫ్ చెల్లించకపోవడం వల్ల పని చేసే కార్మికులకు పెన్షన్‌లు రావడం లేదని అన్నారు. ఈ ధర్నాలో లత, లావణ్య, సారిక, మమత, మంజుల, సరల, రజిత, లావణ్య, భాగ్య, సుస్మిత, పుష్ప, మానస, దివ్య, నవ్య, సంహిత, సవిత, నవిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న యూనియన్ నాయకులు

ఉక్కిరి బిక్కిరి

(5వ పేజీ తరువాయి)

మరో వారం రోజుల పాటు ఇవే పరిస్థితి ఉండే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ నుంచి 35 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదు అవుతుండగా రాత్రిపూట 20 నుంచి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదు అవుతున్నాయి. పగటిపూట ఉక్కపోతతో ప్రజలు అలసట, డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు. రాత్రిపూట చలితో జలుబు, దగ్గు ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.

టీయూలో కొనసాగుతున్న పరీక్షలు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన బీఎడ్, బీపీఎడ్ పరీక్షలకు 1145 మందికి గాను 1088 మంది హాజరుకాగా 57 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఉదయం జరిగిన ఎంఎడ్ 1, 2, 3, 4వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు ఒకరు హాజరుకాగా, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు ఇద్దరికి ఇద్దరు విద్యార్థులు హాజరైనట్లు ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

రోడ్డు పక్కకి దూసుకుపోయిన టిప్పర్

డిచ్‌పల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారి వద్ద టిప్పర్ అదుపు తప్పి రోడ్డు పక్కకి దూసుకుపోయిందని ఎస్సై షరీఫ్ తెలిపారు. మంగళవారం బీబీపూర్ థండా వద్ద డిచ్‌పల్లి వైపు వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి రోడ్డు పక్కకి దూసుకుపోయింది. అతివేగంతో రోడ్డు పక్కనగల గ్రిల్స్‌ను ఢీకొంది. దీంతో టిప్పర్‌లో ఉన్న వ్యక్తి కాలు క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.

బీసీలకు గాలం

(5వ పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ జనరల్ రిజర్వేషన్ ద్వారా ఈసారి బీసీ రిజర్వేషన్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోని బీసీ నాయకులు జడ్పీ చైర్మన్ అయ్యే అవకాశాలపై ఇప్పటి నుంచే ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. మెజార్టీ ఎంపీపీ స్థానాలతో పాటు సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలను కూడా కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు బీసీ రిజర్వేషన్ల గాలం వేస్తున్నట్లు తెలుస్తుంది.

గత ఎన్నికల్లో బీసీలపై పట్టింపేది...?

ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్ ఉండగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడు రాహుల్‌గాంధీ సూచనల మేరకు ముందుకు వెళ్తోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ ముఖ్యమంత్రి అవుతారనే పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఏ విధంగా ప్రాధాన్యం ఇస్తుందో తెలియజేస్తుంది. కానీ గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు మొండిచేయి చూపింది. సామాజిక కూర్పు పేరుతో జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కసీటు కూడా బీసీలకు కేటాయించకపోగా పార్లమెంట్ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థికి నిజామాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కేటాయించకపోవడంతో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఆ వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ గెలుచుకుంది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో మిశ్రమ ఫలితాలు సాధించింది. ఐదు అసెంబ్లీ స్థానాలకు కేవలం రెండు స్థానాలు గెలుచుకోగా పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకోలేకపోయింది. ఇటీవల జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీసీ నినాదం జిల్లాలో గట్టిగా పనిచేసింది. కామారెడ్డి జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ స్థానాలలో జుక్కల్ ఎస్సీ రిజర్వేషన్ కాగా, మిగిలిన మూడింటిలో ఒక్క స్థానాన్ని కూడా బీసీకి కేటాయించలేదు.

ప్లీజ్.. ఒక్క క్షణం..

(5వ పేజీ తరువాయి)

ఇలా ఏదో ఒక కారణంతో మనస్తాపానికి గురవుతున్నారు. కొందరు క్షణికావేశానికి గురై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆ సమయంలో అయినవారిని, తమపై ఆధారపడి ఉన్నవారిని మరిచిపోతున్నారు. ఫలితంగా కుటుంబాలు వీధినపడుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడి, ఆత్మన్యూనతాభావంతో ఎక్కువ మంది ఈ విధంగా చేస్తున్నట్లు మానసిక వేత్తలు సూచిస్తున్నారు.

ఆన్‌లైన్ గేమ్స్, చదువు ఒత్తిడి

ఎక్కువ మంది యువకులు ఆన్‌లైన్ గేమ్స్‌లో డబ్బులు పోగొట్టుకోవడం, చదువు ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రులు ఒకటికి రెండు సార్లు ఆలోచన చేయాలి. ముఖ్యంగా యువత ఎక్కువగా ఆన్‌లైన్ రమ్మీ, కేసినో, పబ్జీ వంటి వ్యామోహిత గేమ్‌లకు అలవాటుపడుతున్నారు. డబ్బులు పోగొట్టుకుని రుణాలపాలవుతున్నారు. వేరేదారి తెలియక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పదో తరగతి వరకూ తెలుగుమీడియంలో ఉండి ఒక్కసారిగా కార్పొరేట్ కాలేజీల్లో చేరే విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. పైగా అక్కడి హాస్టల్ వాతావరణానికి, తరగతులకు, ఇంగ్లిష్ మీడియం బోధనకు అలవాటుపడలేకపోతున్నారు.

విద్యారంగంలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

(5వ పేజీ తరువాయి)

మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతం వరకు నిధులు సుమారు 22వేల కోట్ల రూపాయలను విద్యారంగానికి కేటాయించారని గుర్తు చేశారు. కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యాలయాల్లో మెరుగైన వసతుల కోసం ప్రభుత్వం జిల్లాకు 42 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని హితవు పలికారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సరికొత్త పద్ధతిలో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నిత్య విద్యార్థిగా కృషి చేయాలన్నారు. ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి రంగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేలా సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ చైర్మన్ సీతయ్య, నాగజ్యోతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం..

రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన ప్రధానోపాధ్యాయుడు శంకర్‌ను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శంకర్‌కు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. శంకర్ మోపాల్ మండలంలోని బోర్గాం(పి) జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

కేన్సర్ రోగులకు ఆరోగ్య సిరులు

(5వ పేజీ తరువాయి)

జూమ్ సమావేశం ద్వారా వర్చువల్‌గా ప్రారంభించారు. జిల్లాలోని కేన్సర్ రోగులకు సత్వర చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర రాజధానిలోని ఎంఎన్‌జే ఆస్పత్రిలో మొదటి డోస్ చికిత్స పొందిన రోగులు ఇకపై రెండో డోస్ నుంచి నిజామాబాద్‌లోని డే కేర్ సెంటర్‌లోనే చికిత్స పొందవచ్చు. దీని ద్వారా నిజామాబాద్ పరిసర ప్రాంతాల రోగులకు పెద్ద ఎత్తున ఉపయోగం కలుగుతుంది. హైదరాబాద్‌కు ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే సమయానికి చికిత్స పొందే అవకాశం లభిస్తుంది. కేన్సర్ చికిత్సకు అవసరమైన మందులు డే కేర్ సెంటర్‌లో అందుబాటులో ఉన్నాయి. 2030 నాటికి జిల్లాలో రీజనల్ కేన్సర్ సెంటర్ ఏర్పాటు కానుంది.

సినిమా గైడ్

దేవి : లిటిల్ హార్ట్స్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఘాటి (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : భాగి-4 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : మదరాసి (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : లిటిల్ హార్ట్స్ (11.00, 4.30, 7.30, 10.30)
: కొత్తలోక (1.35)
స్క్రీన్-2 : మదరాసి (10.45) : ఘాటి (1.40)
: భాగి-4 (హిందీ) (4.35, 10.35) : కొత్తలోక (7.40)
స్క్రీన్-3 : ఘాటి (10.50, 10.30)
: లిటిల్ హార్ట్స్ (1.40) : మదరాసి (4.30, 7.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (తెలుగు) (10.10, 1.05)
: ది బెంగాల్ ఫైల్స్ (హిందీ) (4.00)
: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (8.05, 11.00)
స్క్రీన్-2 : కొత్తలోక (10.40, 4.40)
: లిటిల్ హార్ట్స్ (2.00, 7.45) : ఘాటి (10.30)
స్క్రీన్-3 : లిటిల్ హార్ట్స్ (10.30, 10.50)
: మదరాసి (1.15) : పరం సుందరి (హిందీ) (4.40)
: భాగి-4 (హిందీ) (7.35)
స్క్రీన్-4 : భాగి-4 (హిందీ) (10.00, 1.15) : లిటిల్ హార్ట్స్ (4.30)
: ఘాటి (7.15) : కొత్తలోక (10.40)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,13,800	రూ.1,05,000	రూ.1320

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285

